జనావాసాల మధ్య వర్షపు నీరు

- డ్రెయినేజీ, సీసీ రోడ్లు లేక అవస్థలు
- హామీలు అమలు చేయని ప్రజాప్రతినిధులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న సూర్యవంశీ కాలనీ ప్రజలు


సూర్యవంశీ కాలనీలో మట్టి రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు


ఖాళీ స్థలాల్లో నిలిచిన వరద నీరు


సూర్యవంశీ కాలనీలో ఖాళీ స్థలాల్లో నిలిచిన వర్షపు నీరు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని డీవీకే రోడ్డు సూర్యవంశీ కాలనీలో వర్షపు నీరు జనావాసాల మధ్య నిలుస్తుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ కాలనీలో రెండు దశాబ్దాల క్రితమే ఇళ్ల నిర్మాణాలు జరిగినా నేటికి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నోచుకోలేదు. ఓట్ల కోసం వచ్చినప్పుడు సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేస్తామని చెప్పే ప్రజాప్రతినిధులు గెలవగానే మొహం చాటేస్తున్నారని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. ఆదర్శ వార్డులుగా, కాలనీలుగా తీర్చిదిద్దుతామని చెప్పే నాయకులు సమస్య వచ్చిన సమయంలో ఫోన్ చేసినా ఎత్తడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పై కాలనీల నుంచి వచ్చే వరద నీరు ఖాళీ స్థలాల్లో నిలిచిపోవడంతో సమీపంలోని ఇళ్లవారు అవస్థలు పడాల్సి వస్తోంది.

నాలా పూర్తయ్యేవరకు కష్టమే..

కాపురాల గుట్ట సమీపం నుంచి సూర్యవంశీ కాలనీ మీదుగా గంధంవారిగూడెం చెరువు వరకు నిర్మించనున్న నాలా కొంత వరకు పూర్తయింది. ఈ నాలా మొత్తం పూర్తయితే వరద నీరు దిగువకు సక్రమంగా పోవడానికి మార్గం సులువు అవుతుంది. నాలా పూర్తయ్యే వరకు భారీ వర్షాలు వస్తే మాత్రం స్థానికులకు ఇబ్బందులు తప్పేలా కనిపించడంలేదు. నాలా పనులు వేగంగా జరగడంలేదని స్థానికులు చెబుతున్నారు.

కనీస సదుపాయాలు కరువే..

సూర్యవంశీ కాలనీ-1, కాలనీ-2 లలో మట్టి రోడ్లు ఉండడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్లు బురదమయంగా మారాయి. ఆయా కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యం కూడా లేకపోవడంతో కాలనీలవాసులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీలు లేక ఖాళీ స్థలాల్లోనే మురుగు నిలుస్తోంది. మురుగులో పందులు తిరుగుతుండడం, దోమలు, ఈగలు లాంటి సమస్యలతో అవస్థలు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రెయినేజీ, సీసీ రోడ్లు వేయాలి



మేము ఈ కాలనీలో ఇళ్లు కట్టుకొని 20 సంవత్సరాలు దాటింది. ఇప్పటివరకు ఇక్కడ సీసీ రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టలేదు. ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారు తప్పితే పనులు మాత్రం చేయలేదు. సీసీ రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టి కాలనీలో సమస్యలను పరిష్కరించాలి.
-ఒంటెద్దు బాల్‌రెడ్డి, సూర్యవంశీ కాలనీ

దోమలు విపరీతంగా వస్తున్నాయి



ఎగువ భాగం నుంచి మా కాలనీలోకి వరద నీరు వచ్చి ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలాల్లో నిలుస్తోంది. నాలా పూర్తయ్యే వరకు వరద నీరు సాఫీగా దిగువకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలి. నీటి నిల్వతో దోమల విపరీతంగా వస్తున్నాయి. ఖాళీ స్థలాల్లో మురుగు నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. -కె. రమాదేవి, సూర్యవంశీ కాలనీ

క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం

నకిరేకల్ : ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కోరారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇషా కంటి ఆస్పత్రి వైద్యులు గ్రామంలో వృద్ధులకు, కంటి సమస్యలు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ లలిత్‌కుమార్‌రెడ్డి, వైద్య సిబ్బంది కిరణ్, సాయి, నవీన్, మల్లన్న, విద్యార్థి సంఘాల నాయకులు, గ్రామస్తులు సంపత్, ఉమేష్, రాజు, వెంకన్న, సోమయ్య, ఎల్లమ్మ, నందిని, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి


ఆందోళన చేస్తున్న దళితులు

రామగిరి(నల్లగొండ) : అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామంలో దళితులు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద దళితులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం నిజమైన అర్హులకు అందడం లేదన్నారు. గ్రామంలో ఆర్థికంగా ఉన్న వారిని దళిత బంధు యూనిట్లకు ఎంపిక చేశారని ఆరోపించారు.

99వ రోజు కొనసాగిన దీక్ష


దీక్షలో కూర్చున్న అఖిలపక్ష నాయకులు

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం 99వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

చండూరు(గట్టుప్పల్) : నూతనంగా పట్టా పాసు బుక్ పొందిన వారు ఆగస్టు 4 తేదీలోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏడీఏ ఎల్లయ్య అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో వరి చేలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఏఈఓ జయంతి, దుబ్బాక సుధాకర్, రైతు ఇంగిలి యాదయ్య తదితరులు ఉన్నారు.

వాహనాల వేలం

నాంపల్లి : నాంపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాంపల్లి, చింతపల్లి, మర్రిగూడెం, గుర్రంపూడ్ మండలాల్లోని పలు గ్రామాల్లో నాటు సారాయి తరలిస్తున్న 9 వాహనాలను గతంలో పోలీసులు సీజ్ చేశారు. శుక్రవారం ఎక్సైజు అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి.చాణక్య ఆధ్వర్యంలో ఆ వాహనాలను వేలం వేశారు. జీఎస్టీతో కలిపి రూ.5,33,950 ఆదాయం ప్రభుత్వానికి వచ్చినట్లు చాణక్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నజీర్ పాష, ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

మునుగోడు : మండలంలోని ఊకొండి, సింగారం గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు చెందిన పలువురు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో మానుపాటి సత్యనారాయణ, వేముల నర్సింహ, చెదురువెల్లి నాగరాజు గౌడ్, పాకూరి మధు, బొడ్డుపల్లి సాయి, రజినీకాంత్‌లతో పాటు మరో 20 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, నాయకులు బొమ్మగోని అనిల్‌గౌడ్, పగిళ్ల శ్రీనివాస్, కందుల సూర్యప్రకాష్, జాల చెందు, జింకల మారయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

మునుగోడు : మునుగోడు తహసీల్దార్ ఎం.కృష్ణారెడ్డికి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి రావడంతో ఆయనను శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్.నరేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సయ్యద్, ఏఎస్‌ఓ శ్రీను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి


క్లాక్ టవర్‌సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం సభ్యులు

నల్లగొండ టూటౌన్ : మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలను అరికట్టాలని, రాష్ట్రంలో అల్లర్లు జరుగకుండా శాంతి నెలకొల్పాలని కోరుతూ అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా యాదయ్య, కట్టా వెంకట్‌రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించి హత్య చే యడం దుర్మార్గమన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు గు ర్రం వెంకట్‌రెడ్డి, డాక్టర్ ఏ.ఏ. ఖాన్, గుడిపాటి నా రాయణ, కోమటిరెడ్డి ప్రద్యుమ్నారెడ్డి, షరీఫుద్దీన్, ముత్యాలు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

చండూరు : మణిపూర్‌లో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, కొత్తపల్లి నరసింహ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి


అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 48వ వార్డులో చేస్తున్న అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 48వ వార్డు ఎన్టీఆర్ విగ్రహం నుంచి శివాజీనగర్ రోడ్‌లో రూ.70 లక్షలతో నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎన్జీ కాలనీ పార్కులో హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యామ దయాకర్, మున్సిపల్ ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు అశోక్, వెంకన్న, ఏఈ దిలీప్, రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, మున్సిపల్, కాలనీవాసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి


నకిరేకల్ : సమ్మేళనంలో పాల్గొన్న దైద రవీందర్

నకిరేకల్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ దైద రవీందర్ కోరారు. నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాచర్ల శేఖర్, తాటిపాముల కృష్ణయ్య, కల్లెపల్లి రాములు, రవి, విజయ్, లెనిన్, నరేష్, ఉపేందర్, యాదగిరి, వెంకన్న, తేజ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

దైద రవీందర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి

చిట్యాల : నకిరేకల్ నియోజకర్గంలో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్న దైద రవీందర్‌కు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని పెద్ద కాపర్తి, చిన్నకాపర్తి, ఆరెగూడెం. ఉరుమడ్ల కాంగ్రెస్ గ్రామశాఖల అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, బోయపల్లి వెంకన్నగౌడ్, నాగంపల్లి కిశోర్, చెరుకు సైదులు, మాజీ సర్పంచ్‌లు కట్టంగూరి మల్లేశం, వెంకట్‌రెడ్డి పార్టీ అధిష్టానాన్ని కోరారు. శుక్రవారం చిట్యాలలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మామిడి నాగేష్, ఓర్సు శ్రీను, నందిపాటి మహేష్, శ్రవణ్, మెట్టు అశోక్, ఉమర్, కొండ శేఖర్, కేకే చారి, నూతి తిరుమలేష్ సాగర్ల రాజు పాల్గొన్నారు.

సాదాసీదాగా సామాజిక తనిఖీ ప్రజావేదిక


ప్రజా వేదికలో పాల్గొన్న అడిషనల్ డీఆర్‌డీఓ శైలజ, అధికారులు

కేతేపల్లి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేతేపల్లి మండలంలో 2020 జూలై నుంచి 2023 మార్చి వరకు రూ. 12.55 కోట్ల నిధులతో చేపట్టిన పనులపై శుక్రవారం 12వ విడత సామాజిక తనిఖీ(ఓపెన్‌ఫోరం) మండలకేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, కూలీలు హాజరు కాలేదు. కేవలం సామాజిక తనిఖీ బృందం సభ్యులు, ఉపాధిహామీ సిబ్బంది మాత్రమే పాల్గొనడంతో సాదాసీదాగా ముగిసింది. ఈసమావేశంలో పాల్గొన్న అడిషనల్ డీఆర్‌డీఓ శైలజ మాట్లాడుతూ ఈజీఎస్ పథకం కింద చేపట్టిన ప్రతి పని ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన ప్రయోజనం కలిగే విధంగా ఉండాలని సూచించారు. పలు గ్రామాల్లో కూలీల చెల్లింపులకు సంబంధించిన రికార్డులు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూలీలు చేసిన పనులకు క్షేత్రస్థాయిలో సిబ్బంది కొలతలు తీయడంలో, మెటీరియల్‌కు బిల్లుల గణన చేయడంలో తేడా వల్ల రూ.4,52,779 అదనంగా చెల్లింపులు జరిగినట్లు సామాజిక తనిఖీలో వెల్లడయిందని తెలిపారు. దీనికి ఈసీ, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లను బాధ్యులుగా చేస్తూ అదనంగా చెల్లించిన సొమ్మును రికవరీ చేసేలా డీఆర్‌డీఓకు సిఫారసు చేసినట్లు శైలజ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, అసిస్టెంట్ డీపీఓ గౌతమి, అంబుడ్స్‌మెన్ ఘోరి, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, ఏపీఓ సురేందర్, ఎస్‌ఆర్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. నకిరేకల్‌లో శుక్రవారం పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేదుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 22 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంపాటి శ్రీనివాస్‌యాదవ్, యానాల శ్రీనివాస్‌రెడ్డి, బొంబాయి శ్రీను, వంటిపాక కిరణ్, యాతాకుల శ్రీను, బొజ్జ వైంకుఠ శ్రీనివాస్, కొత్తపల్లి సైదులు, పులిజాల నరేష్, వంటిపాక యాదగిరి, నంద్యాల నర్సింహారెడ్డి, ఇరుగు రవి, నాగబాబు, నగేష్, రాములు, నర్సింహ తదితరులు ఉన్నారు.

అలుగుపోస్తున్న అడ్లూరు చెరువు


అలుగు పోస్తున్న చెరువు

శాలిగౌరారం : మండలంలో ఐదు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు అడ్లూరు చెరువు అలుగుపోస్తుంది. చెరువులోకి ఎగువ ప్రాంతం పంట పొలాల నుంచి భారీగా వరదనీరు వచ్చి చేరడంతో చెరువు పూర్తిస్థాయిలో నిండి శుక్రవారం నుంచి అలుగు పోస్తోంది. శాలిగౌరారం ప్రాజెక్టు కుడి అలుగుకు అడ్లూరు చెరువు గొలుసు కట్టు చెరువుగా నిర్మించారు.

జూనియర్ కాలేజీ విద్యార్థులకు హాస్టల్ మంజూరు

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు హాస్టల్ మంజూరు చేయించినట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏర్పాటైన జూనియర్ కాలేజీ విద్యార్థుల సౌలభ్యం కోసం మండల కేంద్రంలో ప్రభుత్వం బీసీ హాస్టల్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. బీసీ విద్యార్థులతోపాటు ఎస్సీ, ఓసీ విద్యార్థులకు కూడా రిజర్వేషన్ల వారీగా సీట్లు కేటాయిస్తారని అన్నారు. ఈ నెల 31 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.

'గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు బీజేపీ కుట్ర'

మిర్యాలగూడ : గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు బీజేపీ ఎంపీ సోయంబాబురావు కుట్ర చేస్తున్నాడని ఆలిండియా బంజారా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ట్రైకార్ రాష్ట్ర చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్‌ఎస్పీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సోయం బాబురావు చెప్పడం దారుణమన్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటీషన్ వేశారని లంబాడీల, ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలకు పాల్పడుతన్నారని ఆరోపించారు. ఇప్పటివరకు లంబాడీలు, ఆదివాసీలు కలిసిమెలసి ఉన్నారని అలాంటి వారి మధ్య చిచ్చు పెట్టాలని చూడడం దుర్మార్గమైన చర్య అన్నారు. 20 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న రిజర్వేషన్‌ను తొలగించి గిరిజనులకు అన్యాయం చేయాలని బీజేపీ కుట్రలకు పాల్పడుతుందన్నారు4శాతం ఉన్న రిజర్వేషన్‌ను సీఎం కేసీఆర్ పదిశాతంకు పెంచి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. రిజర్వేషన్‌ను తొలగించే ప్రయత్నాన్ని మానుకోవాలన్నారు. ఆయన వెంట చిట్టిబాబునాయక్, భిక్షానాయక్, భాషానాయక్, శ్రీహరినాయక్, గిరినాయక్ తదితరులు ఉన్నారు.

భీమారం కాజ్‌వేపై నిలిచిన రాకపోకలు


భీమారంలో మూసీ నదిపై లోలెవల్ వంతెన వద్ద పహారా కాస్తున్న పోలీసులు

కేతేపల్లి : భారీ వర్షాల కారణంగా మూసీ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో ప్రాజెక్టు దిగువన భీమారం-సూర్యాపేట పట్టణాల మధ్య భీమారం గ్రామ శివారులో మూసీవాగుపై నిర్మించిన లోలెవల్ వంతెన వరదనీటిలో మునిగిపోయింది. శుక్రవారం ఉదయం వంతెన మీదుగా మూడు అడుగుల ఎత్తులో వరద నీరు ప్రవహించింది. దీంతో సూర్యాపేట నుంచి భీమారం మీదుగా మిర్యాలగూడెం వెళ్లే వాహనాల రాకపోకలు గురువారం రాత్రి నుంచి పూర్తిగా నిలిచిపోయాయి. సూర్యాపేట-మిర్యాలగూడెం పట్టణాల మధ్య నడిచే ఆర్టీసీ బస్సులను అధికారులు పూర్తిగా రద్దు చేశారు. వంతెనకు రెండు వైపులా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పహారా కాస్తున్నారు. శుక్రవారం సాయంత్రం వంతెనపై వరద ప్రవాహం తగ్గినప్పటికీ వాహనాల రాకపోకలకు అధికారులు అనుమతించలేదు.

నీట మునిగిన వరి పొలం

నార్కట్‌పల్లి : భారీ వర్షాల కారణంగా మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో చెరువు నిండి అలుగు పోస్తోంది. దీంతో చెరువు సమీపాన గల వ్యవసాయ పొలం దాదాపు నాలుగు ఎకరాల వరకు నీటిలో మునిగింది.

కలెక్టర్ కర్ణన్‌కు అభినందనల వెల్లువ


కలెక్టర్‌తో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, డీఈఓ భిక్షపతి


మొక్క అందజేస్తున్న రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఆర్.వి.కర్ణన్‌ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి శుక్రవారం కలెక్టర్ బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట డీఈఓ భిక్షపతి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఎమ్.మురళయ్య, గేర నరసింహ, పగిడిపాటి నర్సింహ, సైదులు, నాగదుర్గాప్రసాద్, రవి, కె.రమణ, జైపాల్ ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన గ్రంథాలయ చైర్మన్

రామగిరి(నల్లగొండ) : నూతనంగా నల్లగొండ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్.వి.కర్ణన్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు మొక్క అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, గ్రంథాలయ కార్యదర్శి బి.బాలమ్మ, సిబ్బంది నర్సింహారెడ్డి, శ్రవణ్‌కుమార్, రాజేష్ తదితరులు ఉన్నారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న కేశవులు

కలెక్టర్‌కు పుస్తకం బహూకరణ

నల్లగొండ : నూతన కలెక్టర్ కర్ణన్‌ను శుక్రవారం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడువులం మణిదణం 'మానవుడే దేవుడు'అనే తమిళం సాహిత్య పుస్తకాన్ని కలెక్టర్‌కు బహూకరించారు. అదేవిధంగా కలెక్టర్‌కు సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సమితి నాయకులు ఉన్నారు.

గొల్ల, కుర్మల అభివృద్ధికి పెద్దపీట


గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్వామి

మునుగోడు : రాష్ట్రంలోని గొల్ల, కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోతులారం, రత్తిపల్లి గ్రామాలకు చెందిన 28 మందికి లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వం అందజేసిన గొర్రెలను పంపిణీ ఆయన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ నాగమల్లేశ్వరరావు, పశు వైద్యాధికారులు వెంకన్న, శైలజ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె


గట్టుప్పల్‌లో వంటావార్పు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

నార్కట్‌పల్లి : గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. జిల్లా జేఏసీ కన్వీనర్ కొండ వెంకటయ్య, నరకుడుబిందెల నరసింహ, ఎండీ షకీల్, శేఖర్, శివశంకర్, ఎల్లయ్య, చిక్కుల రమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వంటావార్పు

చండూరు(గట్టుప్పల్) : సమ్మెలో భాగంగా గట్టుప్పల్ మండల కేంద్రంలో జీపీ కార్మికులు వంటావార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేష్, గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, పుష్పలత, దాసు, సురేష్‌నాయక్, కిన్నెర అబ్బయ్య, వెంకటమ్మ, పద్మ, చంద్రయ్య, వెంకన్న, పరమేష్, మహేందర్, శ్రీనివాస్, భిక్షం, యాదగిరి, నాగరాజు, అంజమ్మ పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చుని నిరసన

కేతేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ కార్మికులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. పంచాయతీ కార్మికులు యూనియన్ మండల అధ్యక్షుడు ఏడాకుల కోటయ్య కార్మికులు ఆశీర్వాదం, సైదులు, వి.లింగయ్య, పి.భద్రయ్య, , కె.మహేష్, సైదులు, వెంకటాచారి, కృష్ణయ్య, బాలశౌరి, ఎం.జానయ్య, దేవయ్య, బాలశౌరి, జ్యోతి, నాగమణి, శోభ, రమణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 23వ రోజు కొనసాగింది. యూనియన్ మండల అధ్యక్షుడు వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, మంజుల, రాములు, రమేష్, ముత్తమ్మ, సునీత, పద్మ, పోచమ్మ, నర్సింహ, శ్రీను, యాదమ్మ, రాములమ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

రామగిరి(నల్లగొండ) : మొహర్రం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని పాతబస్తీలోని చిన్నాల్ సాహెబ్ సవారి వద్ద శుక్రవారం ముస్లిం ప్రార్థనలు చేశారు. మైనార్టీ నాయకుడు మహ్మద్ హన్ను మాట్లాడుతూ 9 రోజులుగా భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశామని తెలిపారు. చివరి రోజు శనివారం పట్టణంలోని పాతబస్తీ నుంచి పానగల్ వరకు పీర్ల ఊరేగింపు నిర్వహించి తిరిగి పాతబస్తీకి తీసుకొస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్, జుబేర్, బాయమ్మ, జానీ, సమీర్, తాయార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జికి గూనలు ఏర్పాటు

మర్రిగూడ : శివన్నగూడ గ్రామ సమీపంలో వర్షాలకు బ్రిడ్జిపైనుంచి వరద నీరు ఉధృతంగా పారుతోంది. దీంతో గ్రామం నుంచి అంతంపేట మీదుగా గట్టుప్పల్, చౌటుప్పల్ మండలాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి వెడల్పు చేయాలని కోరుతూ సర్పంచ్ సబితాయాదగిరిరెడ్డి స్థానిక ఎంపీడీఓకు విన్నవించారు. స్పందించిన ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు గూనలను సమకూర్చారు. గూనలను శుక్రవారం వాగు వద్దకు చేర్చారు. గూనల ఏర్పాటు పనులను పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పర్యవేక్షించారు.

కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ధర్నా

సంస్థాన్ నారాయణపురం: తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పీహెచ్‌సీ ఎదుట కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులు ధర్నా చేశారు. మీనా, కిర్తనా, పుష్పలత, అనురాధ, ముత్యాలు, మల్లికార్జున్, రమణ, పద్మ పాల్గొన్నారు.

పాత భవనాలు కూల్చివేత

చండూరు : వర్షాలు కురుస్తుండడంతో చండూరు మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు. పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ కమిషనర్ ముజాయొద్దీన్, మేనేజర్ ప్రభాకర్ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పట్టణవ్యాప్తంగా 40 వరకు పాత భవనాలు ఉండగా ఇప్పటికే 28 వరకు కూల్చివేశారు. మిగిలిన 12 భవనాల్లో నివాసం ఉండే కుటుంబాలకు తక్షణమే ఖాళీ చేయాలని నోటీసులు అందించారు.

ప్రతిఒక్కరికీ ఉచితంగా విద్య, వైద్యం అందించాలి

నల్లగొండ : ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్య, వైద్యం అందించాలని సమాచార హక్కు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, జలసాధన సమితి నాయకుడు బండమీది అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఎస్బీటీ మార్కెట్‌లోని సంఘం కార్యాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30న జిల్లా కేంద్రంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు గుడిపాటి ఏకోనారాయణ, చేపూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బండమీది అంజయ్య